

1

ముహూర్తం నిర్ణయించడానికెళ్ళిన వరసమ్మగారు వెంటనే తిరిగి వచ్చి అక్కడి కబురు కొడుకు చెవిన వేసింది. రాజు నమ్మలేకపోతున్నాడు. తను ప్రాణంగా ప్రేమించే లక్ష్మి తనకే ఇంత మోసం తలపెట్టుతుందని ఏనాడు కూడా ఊహించి ఎరుగడు.

"ఏమిటంటున్నావమ్మా? నిజమే?"

"నిజమేరా నాకూ అదే ఆశ్చర్యమేస్తోంది"

"నేను నమ్మలేనమ్మా లక్ష్మి అలాంటి నీచపు పని ఎప్పటికీ చేయదు"

"అని నీవు అనుకుంటున్నావు" అంటూ సాగదీసింది రాజు అక్క పార్వతమ్మ.

"నేను మాత్రం ఇలా అవుతుందని అనుకున్నానట్రా. ఏదో అన్నకూతురు. మనలో పిల్లని ఎంతో ఆశపడ్డాను"

"అయినా దీని కంతకు వీడే కారణమే. నిరుడు వాళ్ళు పెళ్ళిచేసుకోమంటే వీడు దాని చదువంటూ ఇంతవరకూ తెచ్చాడు. ఆడదానికినికి చదువులేకపోతే కొంప మునిగినట్లు దానికి చదువో అని గోల"

"అయితే అదలా కాని పనులు చేస్తుందని వీడు కలగంటాడేమిటే?" అని వరసమ్మగారు రందుకొంది.

"దానమ్మ కడుపుచల్లగ ఆ రాజాలు నీకు చెప్పింది కాబట్టి సరిపోయిందికాని లేకపోతే మనవాడికో కని దాపురించేది"

"ఊఁ మరే రాజాలు చెప్పగానే సరాసరి వెళ్లి లక్ష్మినే అడిగాను. 'నిజమే అత్తయ్యా తెలియక చేశాను'ని ఒకటేగోల"

ఈ మాటలు వింటున్న రాజు హృదయం బరువెక్కింది. ఇంక అక్కడ నిలవ్వలేక తన గదివైపుకు దారితీశాడు.

"ఏమిట్రా పిచ్చిసన్నాసీ! దాని తాత లాంటిదాన్ని తీసుకొచ్చి నీకు పెళ్ళిచేస్తా నన్న" తల్లిమాటలు వినిపించాయి రాజుకు.

రాజు గదిలోకి పోయి తలుపేసుకున్నాడు. మంచంమీద పడి ఎంతోసేపు ఏడ్చాడు. తన లక్ష్మి ఇలా చేస్తుందా? ఛీ లక్ష్మిని అనుమానించడమేమిటి, అనుకొన్నాడు. మరి అమ్మచెప్పినమాట? లక్ష్మి ఒప్పుకుందని చెప్పింది.

ఎప్పుడూ లక్ష్మి ఇలాంటి పని చెయ్యదు. అనుకొంటూ పరిపరివిధాల ఆలోచనలతో వేగిపోయాడు. పోనీ లక్ష్మినే వెళ్ళి అడిగితే! అన్న ఆలోచన తట్టింది. ఇంక ఆగలేకపోయాడు...ఎలా ఉన్నవాడలా బయలుదేరాడు. ఎర్రగా చింతనిప్పుల్లా ఉన్న కొడుకు కళ్లు చూసింది తల్లి.

"ఎక్కడికిరా చీకటిపడి" అంది బయటకు పోతున్న కొడుకునుద్దేశించి.

రాజమండ్రి. మావయ్యగారింటికి" సమాధానం చెపుతూనే గుమ్మం దాటాడు.

"సిగ్గులేదురా. ఇంకా ఎందుకు." అని పార్వతమ్మ గర్జించింది. అప్పటికే గుమ్మం దాటి చాలదూరం వెళ్ళాడు రాజు.

2

రాజు రైలు దిగి వెళ్ళగానే గుమ్మంలోనే రాఘవయ్యగారు ఎదురయ్యారు. రాజును చూచి కొయ్యబారిపోయాడు, కొంచం తమాయించుకొని "రా నాయనా. గుమ్మంలోనే నిలబడ్డావేమిటి" అన్నారు.

విజయ సూర్యం

రాజుమాట్లాడకుండా వెళ్ళి వరండాలోని కుర్చీలో కూర్చున్నాడు. ఎదురుగా బల్లమీద రాఘవయ్యగారు చతికిలబడ్డారు. లక్ష్మి చిన్నతమ్ముడు గోపి 'బావ వచ్చా' డంటూ రాజు ఒళ్లోకి దూకాడు. సీతమ్మగారు గబగబవచ్చి రాజును చూచి వెంటనే లోపలకు వెళ్ళిపోయింది.

"రాజు వచ్చాడు. ఏమని సమాధానం చెప్పాలే? నా కడుపున చెడపుట్టావు!" ఈ మాటలతోపాటు ఏడ్పు వినవచ్చింది రాజుకు.

"రాజు వెంటనే లేచాడు."లక్ష్మి ఉందా మావయ్యా?" అంటూ లోపలికి దారితీశాడు. తిన్నగా లక్ష్మి ఉన్న గదిలోకి వెళ్ళాడు.

"లక్ష్మీ" అంటూ పిల్చాడు రాజు.

కిటికీలోనుండి బయటకు చూస్తున్న లక్ష్మి కళ్ళనీళ్లు తుడుచుకుంటూ వెనక్కి తిరిగింది.

"వచ్చావా బావా!" అంది ఏమనాలో తెలియక.

"లక్ష్మీ! నిజమేనా?" అని సూటిగా ప్రశ్నించాడు.

"అవును బావా" అంది వెంటనే చేసిన తప్పు ఒప్పుకుంటూ.

రాజు స్తంభించిపోయాడు. ఈ సమాధానం వస్తుందనుకోలేదు. "ఏమిటంటున్నావు లక్ష్మీ?"

"నిజమే. తెలియకచేశాను బావా. నన్ను క్షమించు" అంది గద్గదకంఠంతో.

"నిజమేనన్నమాట!" వెనక్కి తిరిగాడు రాజు. "నేను వచ్చినపని అయింది లక్ష్మీ. వెళతాను. కాని నీమీద నాకేమాత్రం కోపంలేదు. ఎప్పుడూ నువ్వు సుఖపడాలనే కోరుతూంటాను" అంటూ ముందుకు నడిచాడు.

"బావా, నన్ను క్షమించానని చెప్పి మరీ వెళ్ళు" అంది ఏడుస్తూనే. రాజువద్దనుండి సమాధానంలేదు.

"నామీద కోపం లేదన్నావు. మరి నాతో మాట్లాడకుండానే వెళ్లిపోతావా బావా?" ఎంతో దీనంగా ప్రశ్నించింది.

అవును నిజమేననుకుంటూ రాజు లక్ష్మివేపు తిరిగి "క్షమించవలసిన తప్పేం చేశావు? నన్ను పెళ్లిచేసుకోవడం ఇష్టంలేక నీకు నచ్చినవరుణ్ని నీవే వెతుక్కున్నావు. ఇదీ తప్పా. పిచ్చిపిల్లా" అన్నాడు.

"లోకంలో చాలమందిలాగ నేను మోసపోయాను. బావా! నిజం చెప్పాలంటే నీకన్న నేనెవర్నీ ఎక్కువ ప్రేమించలేను"

"ఏమిటంటున్నావు లక్ష్మీ"

"నిజం చెపితే నీకు అర్థమవ్వడంలేదా బావా"

"అందుకే కాబోలు నీ కానిపనులు"

"అదే నేను చేసిన పొరపాటు. నేను మనస్ఫూర్తిగా ఈ నీచపుపనికి పూనుకోలేదు. నాజీవితంలో లేని కొన్ని శక్తులు ఇలాగ నన్ను ముందుకు త్రోశాయి. కాని ఈవాళ నిజ పరిస్థితి చెప్పితే ఎవరూ నమ్మలేరు బావా."

రాజుకు తలతిరిగిపోతూంది. ఏమి మాట్లాడడానికీ తోచడంలేదు.

"పోనీలే బావా లోకంతోపాటు నీవూ ఆడది చేసినతప్పు క్షమించలేవు. కాని ఈ రుమాలు నా గుర్తుగా నీదగ్గరుంచుకో" అంటూ జేబురుమాలిచ్చింది. రాజు మాట్లాడకుండా అందుకొన్నాడు. ఇంక అక్కడ

నిలబడలేకపోయాడు. గబగబ గుమ్మందాటి స్టేషనువైపు దారితీశాడు. రుమ్మాలు విప్పి చూశాడు. 'లక్ష్మి' అని ఎంతో నేర్పుగా కుట్టిఉంది.

3

గుమ్మంలో అడుగు పెడుతున్న కొడుకును చూసి "ఏమిరా! అనుమానం తీరిందా?" అంది తల్లి.

రాజు సమాధానం చెప్పకుండా లోపలికి నడిచాడు. మర్నాడు ఆఫీసుకెళ్లి పదిహేను రోజులు శెలవు పెట్టాడు. ఇంట్లో కూర్చుని ఎప్పుడూ ఆలోచనే. తప్పుదారి త్రొక్కిన లక్ష్మి తన్నింకా ప్రేమిస్తున్నదా? అయితే అంత ప్రేమున్నది అలా ఎందుకుచేస్తుంది? అంతుదొరకటంలేదీ ప్రశ్నలకు. "లక్ష్మి అమాయకురాలు. దీనికంతకూ స్నేహితుల ప్రోత్సాహమే కారణం. క్షమించగల్గితే లక్ష్మిని పెళ్ళిచేసుకొని సుఖపెట్టరా" అని తన స్నేహితుడు రామారావు రాజమండ్రినుండి ఉత్తరం వ్రాశాడు. వాడిది సంస్కారహృదయం కాబోలు అనుకున్నాడు రాజు.

రోజులు దొర్లిపోతున్నాయి. రాజు మామూలు మనిషిలా తిరుగుతున్నాడేకాని లోపల ఎంత కుమిలిపోతున్నాడో ఎవరికీ అక్కరలేకపోయింది.

ఆరోజు ఆదివారం. భోజనంచేసి వరండాలో మడతకుర్చీలో పడుకున్నాడు. పేపరు చదువుతున్నాడన్న మాటేకాని దృష్టి అక్కడలేదు. పేపరు మడిచి ప్రక్కన పెట్టి అలా పైకి చూస్తూ ఉండిపోయాడు. పాపం లక్ష్మిని ఇంట్లోవాళ్ళు రాచి రంపాన పెడుతున్నారట. ఎంత బాధపడుతోందో. ఈ ఆలోచన తట్టేసరికి అతని మనస్సు మనస్సులోలేదు. అయినా తనేం చేయగలడు? అనుకుని సరిపెట్టుకోవాలనుకున్నాడు. కాని వెంటనే తన లక్ష్మిబాధ తనకు కాక మరెవరికి అని తోచింది.

"నీవు చేపట్టకపోతే లక్ష్మిగతేం కావాలో ఆలోచించావా, ఈ లోకంలో నీ కళ్ళముందే లక్ష్మి పడరానిపాట్లు పడుతుంది. సహించగలవా?" అని అంతరాత్మ బోధించింది. లోకం క్షమించి ఊరుకుంటుంది.

ఇంతలో పోస్టుమేన్ 'ఉత్తరమండీ' అంటూ కవరు పడేసి వెళ్లిపోయాడు. ఎక్స్‌ప్రెస్ డెలివరీ. రాజు కంగారుగా ఉత్తరం విప్పాడు. రాజమండ్రినుంచి వచ్చింది.

"బావా,

ఈ ఉత్తరం నీచే అందుకుంటావని ధైర్యంతో వ్రాస్తున్నాను. నీకు ఇంకా నామీద కోపం తగ్గలేదా బావా. మాతృదేవి కూడా క్షమించలేకపోతున్నది నా తప్పు. నీవుమాత్రం క్షమించగల్గుతావా! కాని నాపిచ్చి. ఏమిటో నీవు క్షమించావని ఒక్కసారి అంటే చాలు. నా హృదయం తేలికపడుతుంది. తప్పుచేసినవాళ్ళు పశ్చాత్తాపపడితేమాత్రం ఎంతమంది గుర్తిస్తారు బావా! నీవు క్షమిస్తావు కదూ.

'నీ లక్ష్మి.'

ఉత్తరం చదివేడు. "నిన్ను ఏనాడో క్షమించగల్గాను లక్ష్మి. కాని లోకానికి జడిసి పైకి చెప్పలేకపోయాను. కాని ఇప్పుడా అవస్థ అతిక్రమించ దలచాను లక్ష్మి" అంటూ పూనికతో కుర్చీలోనుండి లేచాడు.

4

వీధి వరండాలో పార్వతమ్మ భగవద్గీత చదువుకూంటే ఇరుగుపొరుగువాళ్లు చేరారు. తల్లి ఒంట్లో బాగాలేదని పడుకొంది. రాజు నెమ్మదిగా తల్లిదగ్గర కెళ్ళి "అమ్మా" అని పిల్చాడు.

"ఏం నాయనా?" అంటూ ఆవిడ మంచంమీద లేచి కూర్చుంది. రాజు ముఖం

★ లోకం దృష్టిలో!! ★

చూసేటప్పటికి కావిడ కడుపు తరుక్కుపోయింది. "అదేమిరా బాబు అలా వున్నావు? ఒంట్లో బాగా లేదా?" అంది ఆదుర్దాగా.

"అది కాదమ్మా...అమ్మా లక్ష్మిని నేను పెళ్లి చేసుకుంటానమ్మా" అన్నాడు ఎలాగో ధైర్యం చేసి.

"అదేమిట్రా. ఆ చెడినదాన్ని చేసుకుంటానంటున్నావా?" తల్లి విస్తుపోయింది.

"నీ అన్నగారి కూతురు తప్పు క్షమించలేవా అమ్మా."

"మనం సరిపెట్టుకుంటే మాత్రం, లోకం కోడై కూయదురా. వద్దురా మనకీ తలవంపు పనులు."

"అమ్మా నేను లక్ష్మిని తప్ప ఇంకెవరినీ చేసుకోలేనమ్మా. లక్ష్మిని చేసుకోవడానికి నీ అనుమతి ఇయ్యవూ" అంటూ చేతులు పట్టుకొని ప్రాధేయపడడం మొదలు పెట్టాడు.

"......అమ్మా చిన్నప్పుడే నాన్న పోయారు. అప్పటినుంచి పెంచి పెద్దవాణ్ణి చేశావు. అభివృద్ధిలోకి తీసికొచ్చావు. ఇప్పుడీ కోర్కె నెరవేర్చలేవా అమ్మా? నీ అనుమతి లేనిదే నే నీ పని చేయలేనమ్మా. ఊఁ అనవూ" అంటూ దీనంగా ప్రార్థించాడు.

నరసమ్మగారి ప్రాణం కొట్టుకుపోయింది. నిజమే. చిన్నప్పటినుండి పెంచింది. తండ్రి లేని లోటు కనిపించనీయలేదు. "నేను సుఖంగా ఉండాలంటే లక్ష్మిని పెళ్లి చేసుకోడానికంగీకరించు" అంటున్నాడు. పెద్ద కూతురు రాత ఎలానూ బుగ్గిఅయింది. ఇంక ఈ కొడుకైనా తన కళ్ళముందు సుఖంగా మెలగకపోతే తాను భరించలేదు. నరసమ్మగారి కళ్లలో నీళ్లు తిరిగాయి.

"అమ్మా ఊఁ అనవూ" అని ప్రాధేయపడుతున్నాడు కొడుకు. ఈ పనే తన కూతురు చేసిఉంటే కడుపులో పెట్టుకోదూ. ఆలోచిస్తున్న దావిడ.

"లక్ష్మి తప్పు క్షమించలేవా అమ్మా."

"అలాగే నాయనా. నీ సుఖంకన్న నాకింకేం కావాలి" అంది నెమ్మదిగా ఆ తల్లి.

"నిజమేనా అమ్మా! లక్ష్మిని పెళ్లి చేసుకోనా అమ్మా. నేనంటే నీకెంత ప్రేమమ్మా" అంటూ తల్లి ఒళ్లో తలదాచుకొన్నాడు.

"పిచ్చి నాయనా" అంటూ కొడుకు తల నిమిరింది తల్లి.

పెళ్లి చాలసామాన్యంగా జరిగిపోయింది. ఈ పెళ్లి పార్వతమ్మకు బొత్తిగా ఇష్టంలేదు. మొదట పెళ్ళికి రానన్నా తమ్ముడి బలవంతంమీద చివరకు బయలుదేరింది. లక్ష్మిని వెంటనే కాపురానికి తీసుకెళ్ళిపోయారు.

5

ఆ రోజు ఆఫీసు కెళుతూ రాజు "ఈరోజు సినిమా కెళదాం. నేను వచ్చేటప్పటికి రెడీగా ఉండాలి సుమా" అన్నాడు లక్ష్మితో.

సాయంత్రం లక్ష్మి అత్తగారిదగ్గరకెళ్ళి "అత్తయ్యా మీ అబ్బాయి సినిమాకు వెళదామన్నారు వెళ్ళమా'? అంది.

"అలాగే వెళ్ళమ్మా. ఈమాత్రం దానికే అన్నడగాలా"

లక్ష్మి గంతులేస్తూ గదిలోకి వెళ్ళింది. ఇదే తను మొదటిసారిగా భర్తతో సినిమాకు బయలుదేరడం. పెట్టెదగ్గర కెళ్లింది. ఏం చీర కట్టుకుంటే బాగుంటుందో? తనకేం తోచడంలేదు. అబ్బ ఈపాటికి ఆఫీసునుండి రాకూడదూ. తన చీర సెలక్టుచేసి పెట్టరూ! గడియారంవంక చూసింది. నాలుగుగంటలయింది. అబ్బో అయిదుగంటలకుగాని రారు. అయినా తనకీ తొందరేమిటి? అవును మరి వచ్చేటప్పటికి 'రెడీ'గా ఉండాలిగా. మళ్లీ పెట్టెలో చీరలన్నీ ఇటు వటు తిరగవేసింది. ఈ చీరంటే ఆయనకు చాల ఇష్టంఅంటూ నీలిరంగు సిల్కుచీర, గులాబిరంగు జాకెట్టు తీసింది. 'అరే! ఈగొడవలో కాఫీ కలపడం మరచిపోయానే' అనుకుంటూ వంటింట్లోకి దారితీసింది. లక్ష్మి గుమ్మందగ్గరే ఆగిపోయింది ఆడపడుచు పార్వతమ్మ మాటలు విని.

"పెళ్ళయి పట్టుమని పదిరోజు లయిందో లేదో. వీడు పెళ్ళాంతో సినిమాలకు బయలుదేరాడు! సిగ్గులేకపోతే సరి! ఎలాగైతే గొప్ప పెళ్ళాన్ని సంపాదించేనని."

"పోనీ లేవే. ఈ రోజుల్లో ఇలా ముడిపడడమే తరవాయి పెళ్లాన్ని వెంటేసుకొని తిరుగుతున్నారు. వాడికిమాత్రం పెళ్లాంతో సినిమాకు వెళ్ళాలని ఉండదేమిటి?" అంది నరసమ్మగారు.

"అయితే ఇలా అందరూ అయినదాన్ని కానిదాన్ని చేసుకొని నాకేకదా దొరికింది పెళ్ళామంటూ మెడకు కట్టుకొని తిరుగుతారా? అదిగో నరసమ్మగారి కోడలు చెడినదాన్ని పెళ్ళిచేసుకొన్నారని గుసగుసలాడక" అంటూ అడ్డుపుల్ల వేసింది పార్వతమ్మ.

"పోనీయవే. ఏదో తెలియక చేసింది. మనమే అల్లరిపెట్టుకుంటే ఎలా" అంది నరసమ్మగారు తలవంచుకొని కాఫీ కలుపుతూనే.

"అదిగో నేనేమన్నా అంటే చాలు. అల్లరి అని అఘోరిస్తారు. నాకేం మీ గొడవలు" అంటూ ముక్కు ఎగబీల్చుకుంటూ బయలుదేరింది.

◆◆◆◆◆◆◆◆◆*◆◆◆◆◆◆◆◆◆◆

మానేజరు: (గుమాస్తాతో) ఏమయ్యా! నిన్న మీ మామయ్యగారిని చూడ్డానికి వెళ్తానని సెలవు పెట్టి రాత్రి సినిమా హాలులో కనపడ్డావేం?

గుమాస్తా: అవునండి. మా మామగారు ఆ సినిమాలో యాక్టు చేశారు.

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట **అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes)** ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా విలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచ పుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోష్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

★ లోకం దృష్టిలో!! ★

లక్ష్మి గిరుక్కున తిరిగి గదిలోకి వెళ్ళి మంచంమీద పడి వెక్కి వెక్కి ఏడ్వడం మొదలు పెట్టింది. ఇంతవరకు తను చేసిన తప్పును ఈ యింట్లో ఎవరూ రెట్టించలేదు.



తన ఆడపడుచు హృదయంలో ఇంకా తను చేసినతప్పు మెదులుతూనే ఉందన్నమాట. అందుకే కాబోలు తనతో సరిగా మాట్లాడదు. ఈయింట్లో ఈవిడముందు తనెలా మసులుకోవడం? భర్త ఎంతో ప్రేమగా చూస్తాడు. కాని ఏంలాభం? ఈ యింట్లోకూడా తన తప్పును రెట్టించేవారున్నారనే సంగతి గుర్తుకురాగానే లక్ష్మికి దుఃఖము ఆగలేదు. భవిష్యత్తుగురించి భయంకరమైన ఆలోచనలురావడంతో వణికిపోయింది. దానితో హృదయం వికలమైపోయింది. గుండె చెదిరిపోయేలా ఏడ్చింది.

ఇంతలో "లక్ష్మీ" అంటూ రాజా గదిలోకి వచ్చాడు.

"అరె ఇంకా పడుకున్నావేమిటి? ఆ నీలంచీరే తీశావా. నేను అలాగే అనుకున్నానుసుమా!" అంటూ జోళ్లు విప్పుకోవడానికి కుర్చీలో కూర్చున్నాడు. లక్ష్మి కంగారుగా మంచంమీదనుండి లేచి గబగబ గదిలోనుండి బయటకు వెళ్ళబోతూంటే "మంచినీళ్లు కావాలి లక్ష్మీ" అన్నాడు.

రాజా బట్టలు మార్చుకొని అద్దంముందు నిల్చుని తల దువ్వుకుంటున్నాడు. లక్ష్మి కాఫీగ్లాసు తీసుకొచ్చి టేబిలుమీద పెట్టి ఎదురుగాఉన్న కుర్చీలో పరధ్యాన్నంగా కూర్చుంది. రాజా వెనక్కి తిరిగి "అదేమిటి లక్ష్మీ మంచినీళ్లంటే కాఫీ తీసుకొచ్చావు" అంటూ ఆమె ముఖంలోకి చూశాడు.

అతనిగుండె చెదిరిపోయింది. పెళ్ళి అయినప్పటినుండి లక్ష్మి మొహం అలావుండడము ఎప్పుడూ చూడలేదు. కళ్లు వాచివున్నాయి.
"లక్ష్మీ కళ్ళేమిటి అలా ఉన్నాయి?" దగ్గరకొస్తూనే ప్రశ్నించాడు.

ఈ ప్రశ్నతో లక్ష్మి కళ్లలో నీళ్లు తిరిగాయి. మొహం పక్కకు త్రిప్పుకొని కుర్చీలోనుండి లేచింది. రాజా కంగారుగా "లక్ష్మీ" అంటూ దగ్గరకు తీసుకొన్నాడు. లక్ష్మికి దుఃఖమాగలేదు. "మనం సినిమాకు వెళ్ళవద్దండీ" అంటూ అతని హృదయానికి హత్తుకుపోతూ వెక్కి వెక్కి ఏడ్వడం మొదలుపెట్టింది.

రాజా కేదీమీ అర్థం కాలేదు. లక్ష్మి ఎందుకేడుస్తున్నట్లు? సినిమాకు వెళ్లవద్దంటుందేమిటి? లక్ష్మి తల నిమురుతూ "ఛీ ఛీ అలా ఏడ్వవచ్చా" అంటూ కళ్ళనీళ్ళు తుడిచాడు. నెమ్మదిగా తన ప్రక్కకూర్చో పెట్టుకొని "ఎందు కేడుస్తున్నావు లక్ష్మీ" అని బుజ్జగిస్తూ అడిగాడు.

లక్ష్మి కేం చెప్పాలో తెలియలేదు. ఈ మాట వింటే ఆయన మనస్సుకూడా బాధపడుతుందేమో! తన మనస్సేకాక ఆయన మనస్సూ వికలమైపోతుంది. "అబ్బే ఏమీలేదండి. ఇంటిదగరవాళ్ళు జ్ఞాపక

మెచ్చారు," అంటూ కళ్లుతుడుచుకొంది.

"పిచ్చిదానా దీనికే ఏడవాలా. నాతో చెపితే నేను మీవూరు తీసుకెళ్ళనూ. మళ్ళీ ఆదివారం తీసుకెళ్లతానులే" అంటూ దగ్గరకు తీసుకొని "మరి లే. టైమ్ అయింది సినిమాకు" అన్నాడు...

"వద్దండి."

"అబ్బే ఎలాగైనా ఈరోజు వెళ్ళాలి."

"నా మనస్సేమీ బాగుండలేదండీ" అంది బ్రతిమాలుతూ.

"అయితే సరేలే." అని ఒప్పుకున్నాడు రాజు.

ఆ సాయంత్రం అంతా లక్ష్మి అలానే ఉంది. రాజు ఆమెను ఉత్సాహపరచాలని ఏవేవో కబుర్లు చెపుతూనే ఉన్నాడు. లక్ష్మి కళ్లముందు భవిష్యత్తునిగూర్చి ఆలోచనలు భీకరంగా నృత్యం చేయడం మొదలు పెట్టాయి. రాత్రి నరసమ్మగారు కొడుక్కీ కోడలికి వడ్డించి దగ్గర కూర్చుంది. లక్ష్మి అన్నం సరిగ్గా తినడంలేదని గమనించింది సమంగా తినకుండానే "మజ్జిగపోయండత్తయ్యా" అంది. నరసమ్మగారు మజ్జిగ పోస్తూ "అదేమి తిండే లక్ష్మి, ఈపూట అసలే తినలేదు" అంది.

"అది కాదే అమ్మా. ఈ పాపాయికి వాళ్లింటిదగ్గరివాళ్లమీద బెంగ పుట్టిందట్లే" అన్నాడు నవ్వుతూ.

"అంతా వట్టిదే అత్తయ్యా. ఆయన కెప్పుడూ వేళాకోళమే" అంది చేయి కడుక్కోవటానికి లేస్తూ.

కోడలు అలా నీళ్లగదివేపు వెళ్ళడం చూసి నరసమ్మగారు కొడుకుతో "అది కాదురా. పిచ్చి సన్నాసి. పార్వతిమాటలు వింది కాబోలు. చిన్నపిల్ల. ఏం తెలుస్తుంది" అంటూ పార్వతన్న మాటలు కొడుకుతో చెప్పింది. ఇంతిలో లక్ష్మి వస్తుండడం గమనించి మాట్లాడకుండా ఊరుకొంది. రాజు లక్ష్మిని చూస్తూ "అందుకే కాబోలు నమ్మా. నేను ఆఫీసునుండి వచ్చేటప్పటికి కళ్లు వాచి ఉన్నాయి. చూడు ఎలా ఉందో" అన్నాడు. నరసమ్మగారు లక్ష్మినుద్దేశించి "అదేమిటే పిచ్చిపిల్లా. అది అంటే ఏడుస్తారా. దాని స్వభావమే అంత. నీవేమి మనస్సు కష్టపెట్టుకోకమ్మా" అంది. లక్ష్మి ఈ మాటలకేమి సమాధానం చెప్పలేదు. అత్తయ్య ఎంత మంచిది, అనుకుంటూ గదిలోకివెళ్లింది, తువ్వాలు భర్తకు తెచ్చియియ్యటానికి.

నరసమ్మగారన్న చివరిమాటలు అప్పుడే స్నానాలు ముగించుకొని వచ్చిన పార్వతమ్మచెవుల్లో పడ్డాయి. వస్తూనే తమ్ముడ్నీ, తల్లినీ ఉద్దేశించి "నేనేమన్నానని మనస్సు కష్టపెట్టుకోవడం.' చేసినపని చెప్పడంకూడా తప్పే కాబోలు" అంది వెటకారంగా.

రాజుకీ వెటకారం బాణంలా గుచ్చుకుంది. దానితో కోపం ఆవేశించి "నీకదంతా అనవసర మక్కయ్యా. తెలియక చేసిన తప్పుపట్టుకొని అస్తమానం పీడించడం భావ్యంకాదని నీకు తోచకపోయినా, ఎదుటివాళ్ళు కష్టపెట్టుకుంటారనే జ్ఞానం అయినా ఉండాలి" అన్నాడు విసురుగా.

దీనితో పార్వతమ్మ కోపంతో చర్రున లేచింది. "ఏమిటిరా అంటున్నావు. నాకు ఈనాటికి నీవు జ్ఞానం నేర్పుతున్నావా! నానోరు అయితే మూయగలవు కాని లోకం కోడైకూస్తుంది. దానికేమి చేస్తావురా" అంటూ ఎదురుప్రశ్న వేసింది.

రాజుకు వెర్రికోపం వచ్చింది. వళ్ళు మండిపోతున్నది. "లోకం నువ్వు పడి ఆడిపోసుకోండి అంతే కదూ చేయగలిగేది" అన్నాడు పళ్ళు పటపట కొరుకుతూ.

"ఆ! అంతకన్నా మా వెలిగిపోవడంలేదు నీబ్రతుకు. నీ పెళ్ళాంసంగతి, నీవూ రోజు లోకం నోటిలోనే ఉన్నారు"

'అక్కా నీకదంతా అనవసరం' అంటూ గట్టిగా అరిచాడు రాజు. ఛీ ఇంట్లోవాళ్లు, వీధిలోవాళ్లూ అంతా వకటే, అనుకుంటూ తనగదిలోకి వెళ్ళిపోయాడు.

ఈ సంభాషణంతా తన గదిలోనుండి విని లక్ష్మి గజగజలాడిపోయింది. ఏమిటికి? తను కాపురానికొచ్చిన ఈ కొద్దిరోజులలోనే అప్పుడే గొడవలా? కంపించిపోయింది.

గదిలో కొచ్చిన భర్త రౌద్రాకారము చూసింది. లక్ష్మికళ్ళు చెమ్మగిల్లాయి. రాజు అదిచూసి "అదేమిటి లక్ష్మి! నిన్నేమన్నాను?" అంటూ దగ్గరకుతీసుకొన్నాడు. ఆమె తల నిమురుతూ "అయినా నీవు పిచ్చిపిల్లవుకాని నేనేమైనా అంటే నీకు బాధ కాని, అక్కయ్య అంటే నీకు బాధ ఎందుకు?" అన్నాడు.

"మీరు ఎంత మరిపింప చేసినా, లోకం నాకళ్లముందు నేను చేసినపాపాన్ని ఎత్తిచూపెడుతూనే ఉంటుందండీ" అంది.

"ఛీ. నీవు వట్టి అమాయకురాలవుసుమా. నేనుండగా నీకేం భయం. మనం లోకాన్ని వ్యతిరేకించినవాళ్లం. తెలుసునా" అంటూ ఆమె కళ్లనీళ్ళు తుడిచాడు.

6

రోజులు, వారాలు, నెలలు గడిచిపోతున్నాయి. నరసమ్మగారి రెండోకూతురు సత్యవతమ్మను పురిటికని తీసుకొచ్చారు. కూడా ఏడపిల్ల పైపిల్లవాడు వచ్చారు. కూతురిలా వచ్చిందో లేదో, నరసమ్మగారి అక్కకు ప్రాణంమీద కొచ్చింది వెంటనే బయలుదేరి రమ్మని టెలిగ్రాము వచ్చింది. నరసమ్మగారు బెజవాడ వెళ్ళారు. పార్వతమ్మకు లక్ష్మిమీద కసితీర్చుకోవడానికి ఇప్పుడు వీలుచిక్కింది. తల్లి లేదు. తమ్ముడు ఆఫీసుకు పదిగంటలకుపోయి సాయంత్రం అయిదింటికిగాని రాడు. సత్యవతమ్మ తోడయింది. వీళ్లిద్దరు కలిసి లక్ష్మిని మరీ వేధించుకుతినడం మొదలుపెట్టారు. లక్ష్మి ఏమి సమాధానం చెప్పకుండానే రోజులు దొర్లించివేస్తున్నది. రాజు తరచి తరచి అడిగినా "నాకేమి కష్టమండీ. పిల్లలు వాళ్లు ఉన్నారు. బాగా కాలక్షేపం అయిపోతున్నది" అంటూనే ఉంది. కాని రాజు అంతా గ్రహిస్తూనే ఉన్నాడు.

★ లోకం దృష్టిలో!! ★

ఆరోజు రాత్రి భోజనంచేసి రాజు తన గదిలో మంచంమీద పడుకొని ఆలోచించడం మొదలుపెట్టాడు. తానూహించని కొన్ని కష్టాలు లక్ష్మి కెదురవుతున్నాయనే ఆలోచన వచ్చేసరికి అతని మనస్సు ఎంతో బాధపడింది. తన అక్క లక్ష్మిని అలా మాటలతో బాధపెట్టడం ఎందుకో ఊహించలేకపోయాడు. ఇంట్లోను వీధిలోను అంతా తన గొడవే. ఎంత వినకూడదన్నా లోకం ఆడిపోసుకునే మాటలు చెవుల్లో పడుతూనే ఉన్నాయి. "ఈమాత్రానికే జడుస్తామని కాబోలు." ఛీ పాడులోకం అంటూ చీదరించుకొన్నాడు రాజు.

"అప్పుడే గదిలోకి దూరుతున్నావేమిటి? చంటిదానికి పాలుకలిపి చెంబులో పోయాలన్న జ్ఞానం లేదూ" అంటూ ఉరిమింది పార్వతమ్మ.

రాజు ఈ ఉరుముతో ఆలోచనలోనుండి బయటపడ్డాడు. కంగారుగా వెళుతున్న లక్ష్మిని చూశాడు. గడియారం చూస్తే పదిన్నర అయింది.

పావుగంట తర్వాత తిరిగివస్తున్న లక్ష్మిని దూరంనుంచి చూచాడు. చిక్కిపోయిన ఆ ముఖం, లోతుకుపోయిన కళ్లు—అతని కళ్లు చెమ్మగిల్లాయి. ఆమెను పెళ్ళిచేసుకొన్నది ఎందుకు? సుఖపెట్టాలని కదూ. వేరొకడి చేతిలో అయితే కష్టపడుతుందని భయపడ్డాడు. కాని తను చేసుకొని ఏం సుఖపెడుతున్నాడు? లక్ష్మి వస్తూనే మంచంమీద కూర్చుంది నీరసంగా. భర్త మొహంలోకి చూచింది. "అదేమిటండీ కళ్లనీళ్లు" అంది ఆదుర్దాగా.

"లక్ష్మి నిన్నేమీ సుఖపెట్టలేకపోతున్నాను. క్షమించు లక్ష్మి" అంటూ ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొన్నాడు.

"అదేమిటండీ! మీరు అలా బాధపడితే నామీద ఒట్టేసుమండీ" అంటూ అతని కళ్ళు తుడిచింది.

"నిజమే లక్ష్మి. చూడు నీవు ఎంత నీరసించిపోయావో."

"మీది అంతా చోద్యమేనండి. అయినా మనుష్యులు ఎప్పుడూ వొకలాగే ఉంటారేమిటండీ."

"ఎలాగైనా ఒకసారి డాక్టరుకు చూపించాలి నిన్ను" అన్నాడు.

"దానికేమి గానండీ, నేనంటే మీ కిష్టమేనా" అని ప్రశ్నించింది.

"అదేమిటా పిచ్చి ప్రశ్న?"

"చెప్పండి సమాధానం"

"నాకు మా లక్ష్మి అంటే చాలఇష్టం."

"మరి అయితే నేను చెప్పినట్టు వింటారా"

"నీమాట ఎప్పుడు కాదన్నాను చెప్పు?"

"అయితే మీ అక్కయ్యగార్లు చెప్పిన మాట విని మళ్ళీ ఆ 'యలమర్తి' వారమ్మాయిని పెళ్ళిచేసుకోకూడదండీ. అప్పుడు మీకీ లోకులబాధ ఉండదు."

"నీకెలా తెలిసిందీసంగతి"

"వాళ్లు అనుకుంటూంటే విన్నాను"

"నువ్వు వింటే బాధపడతావని చెప్పలేదు. చూడు లక్ష్మి, వాళ్ళ పాడు ఆలోచనలు!"

"అదికాదండీ. నన్ను ఎక్కడికైనా పంపించివేయండి. మీరు మళ్ళా పెళ్ళి చేసుకోండి. నన్ను చేసుకోవడంవల్ల మీకన్నీ కష్టాలే" అంటూ మొహం ప్రక్కకు తిప్పుకుంది.

"ఛా అవేంమాటలు లక్ష్మి. ఇలా చూడు నీవు నన్ను విడిచిపెట్టి ఉండగలవా" అంటూ తనవేపు తిప్పుకొని కళ్ళల్లోకి చూశాడు.

"నిజమే మిమ్మల్ని వదిలి ఉండలేను. కాని నన్ను బ్రతకనిచ్చేటట్లులేరండీ" అంటూ భోరుమంది మధ్యాహ్నం ఏదో జరిగిఉంటుందని ఊహించుకోడానికి రాజుకెంతో సేపు పట్టలేదు.

"పిచ్చిపిల్లా అలా అధైర్యపడితే ఎలా. మనల్ని ఎవరూ వేరు చేయలేరు. నిన్ను విడిచి నిమిషమైనా ఉండలేను" అంటూ ఆమెను హృదయానికి హత్తుకున్నాడు.

7

లక్ష్మి రోజురోజుకు అధైర్యపడిపోతూ ఉంది తను చేసినది తప్పు—నిజమే. తను చేసింది మహాపాపం.—భర్త క్షమాహృదయుడే - కాని లోకం కాదు కాజాలదు. జీవితాంతము లోకం విధించే శిక్షల ననుభవించడమేనా?

నరసమ్మగారి అక్క పోవడం చేత దుఃఖిస్తూ ఆవిడ తిరిగివచ్చింది. సత్యవతమ్మ పురుడు పోసుకొని అత్తవారింటికి వెళిపోయింది ఆరోజు ఉదయం రాజు లేచేటప్పటికి లక్ష్మి ఇంకా నిద్రపోతూనే ఉంది. మొహం కడుక్కోవడానికి వెళ్ళి తిరిగి వచ్చేటప్పటికి లక్ష్మి ఇంకా పడుకొని ఉండడం చూసి లేపాడు.

"అబ్బ ఒళ్లంతా కాలిపోతూంది" అంటూ తల్లిని పిల్చాడు.

విచిత్రవ్యక్తి
వెల రూ. 1-8-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.

2 బిళ్ళలుగల ప్యాకెట్ మరియు 32 బిళ్ళలుగల డబ్బాలందు.

త్వరితంగ బాధనుండి విముక్తిపొందుటకు

క్రొత్త సీరియల్ నవల

"అపస్వరాలు"

రచయిత: 'శారద'

'మంచీ - చెడూ' నవలద్వారా మా పాఠకులకు పరిచితులైన శ్రీ 'శారద' గారి క్రొత్తనవల "అపస్వరాలు" త్వరలో ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించగలమని తెలపడానికి ఆనందిస్తున్నాము.

జేబు దొంగతనాలు, కాటన్ మార్కెట్లు, దుష్టవ్యాపారం, నిరుద్యోగం, దారిద్ర్యం, ధనలోభం, వంచన, నిరర్థక సంప్రదాయాలు, ఎలెక్షన్లు, కృత్రిమ రాజకీయాలతో నేటి మన సమాజజీవనం అడుగడుగునా అపస్వరాలు పలుకుతోంది. ఇట్టి మన సమాజాన్ని వాస్తవికంగా చిత్రించిన రచయిత కృషిని మా పాఠకులు ఆదరించగలరని నమ్ముతున్నాము.

—సంపాదకుడు

"ఎందుకండీ అంత గాబరా పడతారు" అంటూ లేవబోతూ ఉండగా వరసమ్మగారు వచ్చి లక్ష్మి నుదుటిమీద చెయ్యివేసి చూచి "అబ్బా జ్వరం బాగా వచ్చిందిరా. పోయి డాక్టరుగారిని మందు తీసుకురా" అంటూ కొడుకుతో చెప్పింది.

"వద్దండీ అత్తయ్యా. అదే తగ్గుతుంది" అంటూ లేవబోయింది. కాని నీరసంవల్ల వెంటనే లేవలేకపోయింది. మెల్లిగా లేచి ముఖం కడుక్కొని కొంచం కాఫీ త్రాగింది. వరసమ్మగారు "పోయి నీవు పడుకో అమ్మా" అంటూ బలవంతపెట్టింది.

రాజు డాక్టరుదగ్గర కెళ్లి మందు తీసుకొచ్చి ఒక మోతాదు లక్ష్మిచేత త్రాగించాడు.

రాజు ఆఫీసు కెళ్ళాడు. వరసమ్మగారు లక్ష్మికి కాఫీ ఇచ్చి పడుకోమని చెప్పి తాను భోజనంచేసి ఊరిలో బంధువుల యింటికి వెళ్ళింది. లక్ష్మి అలా కళ్లుమూసుకొంది. ఇంతలో పార్వతమ్మ "మా ఆడపడుచు వచ్చిందే లక్ష్మీ" అంటూ గదిలోకి వచ్చింది. లక్ష్మి లేవబోతూవుండగా ఆవిడ "వద్దులే అమ్మా పడుకో. మునుపటి కన్నా చాల చిక్కిపోయావు అంది."

రుచించలేదు "ఆ! ఏం చిక్కింది. మా తమ్ముడు దాన్ని నెత్తిన పెట్టుకుంటాడు. అయినా ఒకొకళ్ళ అదృష్టమమ్మా. ఎంత కానిపనులు చేసినా ఒకొకళ్ళ అదృష్టములా ఉంటుంది" అంది.

ఈ మాటతో లక్ష్మికి ఒళ్ళు మండిపోయింది. పైమనిషి ఉన్నదని అయినా ఈవిడకు జ్ఞానంలేదేమిటి అనిపించింది. దీనితో అభిమానం రేకెత్తి సహనం దెబ్బతింది. దానితో "ఆయన ఎంత మంచివాడయితే ఏం. పైవాళ్ళు వస్తే..."

మాట పూర్తికాకుండానే "అయితే నీకంటికి నేను రాక్షసిలా కనపడుతున్నానటే" అంటూ గర్జించింది పార్వతమ్మ.

"ఏమో మీకే తెలియాలి" అంది లక్ష్మి.

"ఎంతెంతమాట లంటున్నావే. నేను రాక్షసినటే నీకు. నీలాంటిదాన్ని మావాడు చేసుకొన్నది కాకుండా ఇంతమాటనడానికి ఎవడిచ్చాడే నీ కధికారం. నీమూలంగా కుటుంబగౌరవము మంటగలసిపోయింది. తలెత్తుకొని తిరగలేక చచ్చిపోతున్నాము" అంటూ ఉపన్యాసం మొదలుపెట్టింది.

"అన్నీ ఇష్టమై చేసుకొని ఇప్పుడు నన్నిలా వీధికి లాగడ మెందుకు" అంది

"ఇప్పుడయితే మించిపోయిందిలేదు. అమ్మోరమ్మలా మావాడి నెత్తి నెక్కి కూర్చోకపోతే ఎక్కడికైనా పోరాదూ. శని విరగడవుతుంది."

"అవును చక్కగా కొత్తమరదల్ని తెచ్చుకొని పిండిచేద్దామని మీ ఉబలాటం - మీ రనుకుంటున్నారేమో; మీ తమ్ముడి కంఠంలో ప్రాణముండగా అలాంటి పని చెయ్యరు" అంది మళ్ళీ.

"నీ శని మాకు విరగడయ్యేది ఉంటేగా. పో ముండా అని తన్నుతున్నా కాళ్ళు పట్టుకొని ప్రేలాడే రకానివి నీవు. సిగ్గుంటేగా ముఖానికి?" అంటూ పార్వతమ్మ వెనక్కి తిరిగింది.

ఈమాటతో లక్ష్మి అభిమానం పూర్తిగా దెబ్బతింది. దెబ్బతిన్న లేడిలా చర్రున లేచింది కోపంతో. తానేం చేస్తున్నదీ తెలియనంత ఉద్వేగంలో ఉడికిపోతున్నది. బయట వర్షం పడుతున్నా లెక్కచేయకుండా గుమ్మం దాటింది. నాలుగడుగులు వేసిందో లేదో "వెళ్ళితే వెళ్ళు ఎవరిని బెదిరిస్తావు" అన్న మాటలు వినపడ్డాయి.

సాయంత్రం వరసమ్మగారువచ్చి విషయం తెలుసుకొని అబోలబోమంటూ



తిరుపతి దేవాలయం
చిత్రకారుడు: పాశర్ల సన్యాసరావు (విజయనగరం)

★ లోకం దృష్టిలో!! ★

వచ్చి విషయం విని నిలువునా నీరయిపోయ్యాడు. జ్వరంలో లక్ష్మి ఎక్కడికెళ్లినట్లు? ఇంతలో పార్వతమ్మ ఆడపడుచు రాజుదగ్గరకొచ్చి "ఎలా భరిస్తున్నావు నాయనా ఈవిడని. జ్వరంతో ఉన్న పిల్లని వర్షంలో సాగనంపేసింది" అంది.

8

రాజు అత్తవారింటికెళ్లేటప్పటికి కుమ్మంలో మావగారు డాక్టరును సాగనంపుతూ ఉన్నారు. రాజును చూడగానే ఆయన "ఇదేమిటినాయనా పిల్లను అలా వర్షంలో ఒంటరిగా పంపివేశారు? ఇంటికొచ్చేటప్పటికి వళ్లు తెలియదు" అన్నాడు.

"నాకు తెలియదు మావయ్యా. నేను ఆఫీసుకుపోయినతర్వాత జరిగింది. వినగానే కంగారుపడి బయలుదేరి వచ్చేశాను." అన్నాడు సిగ్గుపడిపోతూ. లక్ష్మి మంచం చుట్టూ అన్నదమ్ములు చెల్లెలు ఉన్నారు. రాజునుచూచి అందరిముఖాలువికసించాయి.

"వచ్చావా బావా నీకు టెలిగ్రామ్ ఇచ్చాము" అన్నారు బావమరుదులు.

లక్ష్మి రెండో అన్నయ్య వాసు లక్ష్మి తలదగ్గర కూర్చుని "మాడమ్మ లక్ష్మి బావ వచ్చారు" అన్నాడు తల నిమురుతూ.

"లేదు అన్నయ్యా ఆయన ఎలా వస్తారు? ఆయనతో చెప్పకుండా నే వచ్చేశాను" అంది బాధగా కళ్లుమూసుకునే. మూసుకున్న కళ్లలోనుండి కన్నీళ్లు తలగడమీదపడ్డాయి.

రాజు లక్ష్మిప్రక్కన కూర్చుని "మాడు లక్ష్మి నేను వచ్చాను" అంటూ మొహంలో మొహంపెట్టి అన్నాడు. లక్ష్మి కళ్లు తెరిచింది. ఎదురుగా భర్త మొహం - దుఃఖం ఆగలేదు. "నన్ను వెళ్ళిపొమ్మన్నారండీ. మీతో చెప్పకుండా వచ్చేశాను" అంటూ ఏడ్చింది.

రాజు "ఇందులో నీ తప్పేముంది లక్ష్మీ! నీకుమాత్రం అభిమానం ఉండదూ. వర్షంలోనే తరిమేసింది రాక్షసి" అంటూ లక్ష్మిని ఓదార్చాడు.

లక్ష్మి అయిదేళ్ల చెల్లెలు మందుగ్లాసు పట్టుకొనివచ్చి "అమ్మ ఇయ్యమంది మందు" అంది ముద్దుగా. రాజు మందు తీసుకొని లక్ష్మిచేత త్రాగించాడు.

"ఏమండీ మీరింకో వూరిలో ఉద్యోగం చూసుకోకూడదండీ" అంది ఆ రోజు మధ్యాహ్నం రాజుతో. లక్ష్మి ఎంత విసిగిపోయి ఈ మాట అందో రాజు గ్రహించలేకపోలేదు.

"అలాగే. నువ్వు కొంచంసేపు విశ్రాంతి తీసుకో" అన్నాడు రాజు.

"ఏమండీ నాకు జ్వరం తగ్గేవరకు ఇక్కడే ఉంటారు కదండీ"

"నీకు జ్వరం తగ్గేవరకూ నేను ఎక్కడికీ వెళ్లను లక్ష్మి."

లక్ష్మి నవ్వుకుంటూ కళ్లు మూసుకొని పడుకొంది. రాజు ప్రక్కనే కుర్చీలో పుస్తకం తిరగేస్తూ కూర్చున్నాడు.

మూడురోజులయినా జ్వరం తగ్గుమొహం పట్టలేదు. సన్నిపాత జ్వరంలోకి దిగిందని డాక్టరు చెప్పాడు. ఆ ఊరిలో ఒక పెద్దడాక్టర్ని తీసుకొచ్చి ఇద్దరూ వైద్యం చేయడం మొదలుపెట్టారు. ఇంట్లో ఎవరికీ కాళ్లాడడంలేదు. రాజు స్వయంగా పరిచర్యలు చేస్తున్నాడు.

రాత్రి పదిగంటలయింది. లక్ష్మి మంచంమీద వళ్ళు తెలియనిస్థితిలో పడుకొని ఉంది. రాజు ప్రక్కనే మడతకుర్చీలో కూర్చుని లక్ష్మివంక చూశాడు. ఆరోజు తను ఆఫీసుకు వెళ్ళకుండా ఉంటే లక్ష్మికి

"ప్రతినెలా నీ జీతంలో నీవు ఇంటికి ఎంత తీసుకు వెళ్తావు?"

"ఒక్క దమ్మిడీ తీసుకు వెళ్లను."

"నిజం?"

"ఎందుకంటే జీతాలిచ్చే రోజున మా ఆవిడ ఆఫీసుకే వచ్చి నా చేతిలోనుంచి లాక్కుంటుంది"

ఇలా జరిగి ఉండేది కాదు. ఇలా ఊహించుకొనేసరికి రాజుకు దుఃఖం ఆగలేదు

ఇంతలో లక్ష్మి కొద్దిగా కళ్లు తెరిచింది. రాజువంక దీనంగా చూసింది. "కళ్ళేమిటండీ అలా ఉన్నాయి. నేను బ్రతకనని చెప్పారా డాక్టరు"? అని అడిగింది. "లేదు లక్ష్మీ! నేనుండగా అలా జరగదు. నిన్ను విడిచిపెట్టి నేనుండగలనా లక్ష్మీ" అంటూ దుఃఖం ఆపుకోలేక చేతుల్లో ముఖం దాచుకున్నాడు.

లక్ష్మి అంత జ్వరంలోను అతని తల నిమురుతూ "నిజమేనండి మీరు నన్ను విడిచి ఉండలేరు. నేను మిమ్మల్ని విడిచి ఉండలేను మరి ఇంకెందుకండి భయం; బ్రతికినా, చచ్చినా ఇద్దరమూను" అంటూ అతన్ని ఓదార్చింది.

"పోనీలే నీకు తగ్గినాకైనా వస్తే బాగుండును ఆ జ్వరం, ఎంత బాధపడిపోతున్నావో."

"ఛీ అవేం మాటలండీ ఇంజక్షనతో చంపేస్తున్నారండీ! ఒళ్ళంతా పోతే, ఇంక ఏమైనా సరే చేయించుకోనండి వద్దని చెప్తారు కదూ"

"అలాగేలే. నిద్రపో" అంటూ రగ్గు కప్పాడు.

"మరి మీరు కూడా నిద్రపోండి. నాకేం ఫరవాలేదు" అంటూ కళ్లుమూసుకొంది.

"ఫరవాలేదులే." అంటూ ప్రక్కనే ఉన్న కుర్చీలో నడుం వాల్చాడు.

నరసమ్మగారు వచ్చింది. ఆమె అందరికన్న దిగాలుపడిపోయింది. అస్తమానూ కోడలి దగ్గరకెళ్ళి "నిన్ను కడుపులో పెట్టుకొని చూసుకొంటానే తల్లీ" అంటూ వాపోవసాగింది.

ఆరోజు డాక్టర్ను చూసి లక్ష్మి కెవ్వుమని కేక వేసింది. "వళ్లంతా పోతే డాక్టరుగారూ, చెప్పండి ఉండండీ." అంటూ బ్రతిమాలడం మొదలు పెట్టింది. కూతురి పరిస్థితి చూచి తల్లి నోట్లో గుడ్డ కుక్కుకొని ఏడ్చింది.

"ఏమిటండీ మీరయినా చెప్పండి వద్దని" అంటూ భర్తవైపు దీనంగా చూసింది. రాజు గోడవైపు మొహం తిప్పుకొని కళ్లనీళ్లు తుడుచుకొన్నాడు.

"అబ్బా చంపేస్తున్నారండీ అందరూ" అంటూ లక్ష్మి మూలిగింది. "అయిపోయిందిలే అమ్మా" అంటూనే డాక్టరు ఇంజక్షనిచ్చాడు.

లక్ష్మికి పదోరోజున సంధి ప్రారంభమయింది. "గుమ్మందగ్గర ఎవరండీ నన్ను పిలుస్తున్నారు? వాళ్లని వెళ్లిపొమ్మనండీ. మిమ్మల్ని విడిచి నేను వెళ్లలేనండీ" అంటూ లక్ష్మి భర్తమెడను రెండుచేతులతోను కౌగలించుకొంది.

రాజు గజగజలాడిపోయాడు. "భయం లేదు లక్ష్మీ" అంటూ ఆమెని గట్టిగా అదిమిపట్టుకున్నాడు.

"ఏమండీ అత్తయ్యా. మీరూ నన్ను క్షమించారు కదూ" అంది అత్తగార్ని చూస్తూ.

"అదేమిటే అలా మాట్లాడుతున్నావు" అంది ఆవిడ కంగారుతో.

భర్తతో "ఏమండీ మీరెంత మంచివారండీ. మీరు క్షమించినా నన్ను లోకం క్షమించలేకపోయింది. ఆడది చేసిన తప్పు లోకం క్షమించదులెండి. దాని స్వభావమే అంతలెండి" అంది. మరుచటిరోజే లక్ష్మికి లోకం విధించే శిక్షలనుండి విముక్తి లభించింది. ★

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నికొక్క, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి



పెప్స సేవించండి.

PEPS

జగద్విఖ్యాతి గాంచిన

గొంతు, రొమ్ము టేబ్లెట్లు.

మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

పెప్స టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్సను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయేంజా, బ్రాంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.